## 6న అంబేద్కర్ స్మారకోపన్యాసం-38

సైఫాబాద్, డిసెంబరు 2 ప్రభాతవార్త: అంబేద్కర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఈ నెల 6వ తేదీ సాయంత్రం తెలుగు విశ్వవిద్యాలయంలోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో భారత రత్న 'డా.బి.ఆర్.అంబేద్కర్ స్మారకోపన్యాసం-38' జరుగుతుందని ట్రస్ట్ తెలిపింది. శనివారం బషీర్‌బాగ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ట్రస్ట్ ఛైర్మన్ డా.కె.లింగయ్య, ప్రధాన కార్యదర్శి గనుమల జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ 'విశ్వ వైతాళికుడు డా.బాబాసాహెబ్ అంబేద్కర్' అనే అంశంపై డా.గంటా చక్రపాణి ఉపన్యాసం చేస్తారని చెప్పారు. ఈ సభలో అంబేద్కర్ అభిమానులు, మేధావుల, కవుల, కళాకారులు, రచయితలు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. తమ ట్రస్ గత 37 సంవత్సరాలుగా ప్రతి ఏడాది అంబేద్కర్ వర్ధంతి రోజున స్మారకోపన్యాసం నిర్వహిస్తున్నామని, ఇది 38వదని, ఎంతో మంది ప్రముఖులు పాల్గొన్నారని వారు వివరించారు.

## నారాయణ సేవలు మరువలేనివి

సైఫాబాద్, డిసెంబరు 2 ప్రభాతవార్త: ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రముఖ న్యాయవాది పి.వి.నారాయణ రావు వర్ధంతి సభ శనివారం నాడిక్కిడ లోక్‌దళ్ పార్టీ కార్యాలయం జరిగింది. ఈ సందర్భంగా లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే నారాయణ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారని, ఆ తరువాత న్యాయవాది పేద, బడుగు బలహీన వర్గాలు ప్రజలకు విశేషమైన సేవలు అందించారని ఆయన గుర్తు చేశారు. నారాయణ సేవలను స్ఫూర్తిగా తీసుకుని నేటి తరం యువత సమాజానికి సేవలు అందించాలని కోరారు. అంతకు ముందు రాజేశ్వర్ రావు, పలువురు నేతలు నారాయణ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ఆదుకోండి




మాట్లాడుతున్న ఎస్.యాదగిరి,సంస్థ చైర్మన్ ప్రఫుల్ రాంరెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 2 ప్రభాతవార్త: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలి, మలి దశలో జరిగిన ఉద్యమంలో పాల్గొని ఎంతో మంది ఉద్యమ కారులు తీవ్రంగా నష్టపోయారని వారిని గుర్తించి ఆదుకోవాల్సిన అవసరం వచ్చేకాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని తెలంగాణ ఉద్యమకారుల సమితి చైర్మన్ ఎస్.యాదగిరి పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమకారుల సమితి సమావేశం యాదగిరి అధ్యక్షతన కాచిగూడలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.ప్రఫుల్ రాంరెడ్డితో కలిసి ఆయన మాట్లాడుతూ మలిదశ అమరుడు శ్రీకాంతాచారి డిసెంబర్ 3న అమరుడయ్యాడని ఉద్యమ కారులను పూర్తిగా విస్మరించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దొర 10 సంవత్సరాల పీడ నుంచి తెలంగాణ విముక్తి కాబోతుందన్నారు. తెలంగాణ అమరుల కుటుంబాలు, ఉద్యమకారుల నిరంతర కృషితో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించబోతుందని వారు ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేసిన ఉద్యమకారులకు వారు కృతజ్ఞతలు చెప్పారు. అమరుల కుటుంబాలను, ఉద్యమకారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరికి నెలకు రూ.. 25 వేలు గౌరవ ఫించన్ ఇచ్చి జీవన భృతి కల్పించాలని రానున్న ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కో చైర్మన్ మంచాల వెంకటస్వామి, కల్లెపు చంద్రన్న ప్రసాద్,హారికృష్ణ తధితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డిని కలిసిన అంబర్‌పేట కాంగ్రెస్ నేతలు



డాక్టర్ రోహిన్‌రెడ్డితో కలిసి రేవంత్‌రెడ్డిని అభినందిస్తున్న దిడ్డి రాంబాబు,పులి జగన్‌లు

హైదరాబాద్, డిసెంబరు 2 ప్రభాతవార్త : పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని శనివారం అంబర్‌పేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నేతలు కలుసుకున్నారు. అంబర్‌పేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ సి.రోహిన్‌రెడ్డితో కలిసి జిహెచ్‌ఎంసి మాజీ ఫ్లోర్‌లీడర్ దిడ్డి రాంబాబు, అంబర్‌పేట మాజీ కార్పొరేటర్ పులి జగన్‌లు రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డిని శాలువ, పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందించారు. కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో అధికారంలోకి తీసుకొస్తున్నందుకు పిసిసి అధ్యక్షుడుని కలుసుకొని అభినందించినట్లు ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. అలాగే అంబర్‌పేట కాంగ్రెస్ నాయకుడు కె.మురళీకృష్ణ న్యూఎమ్మెల్యే క్వార్టర్స్‌కు వచ్చిన రేవంత్‌రెడ్డిని కలుసుకొని 'కాబోయే ముఖ్యమంత్రి రేవంతన్నా' అంటూ అప్యాయంగా పలకరించి అభినందించారు.

## మైనార్టీ ఓట్లే కీలకం

గన్‌ఫౌండ్రి, డిసెంబర్ 2 గోషామహల్ నియోజకవర్గంలో మైనార్టీ ఓట్లు కీలకంగా మారనున్నాయి. నియోజకవర్గం లోని 6 డివిజన్లలో జాంబాగ్,గన్‌ఫౌండ్రి,బేగంబజార్, గోషామహల్,దత్తాత్రేయనగర్,మంగళ్‌హాట్ డివిజన్లలో ఐదు మంది బిజెపి కార్పొరేటర్,ఒకరు మజ్లీస్ కార్పొరేటర్ ఉన్నారు.దత్తాత్రేయనగర్,జాంబాగ్,మంగళ్‌హాట్ డివిజన్‌లలో అత్యధికంగా మైనార్టీలు ఓట్లు అధికంగా ఉన్నాయి.అంతేకాక మైనార్టీ ఓట్లు చీలితే మరోసారికి అవకాశం ఉంటుంది.ఇలా మైనార్టీఓట్లు కీలకంగా మారనున్నాయి. సంక్షేమ ఫలితాల ద్వారా మైనార్టీలు బిఆర్ఎస్‌వైపు మొగ్గు చూపే అవకాశాలు అధికంగా ఉన్నట్లు ప్రచారం జోరుగా సాగుతుంది.మైనార్టీ ఓట్లు బిఆర్ఎస్ పోలవ్వడంతో బిఆర్ఎస్ విజయం సాధిస్తుందని విశ్లేషించుకుంటున్నారు.

## జలమండలికి పిఆర్ఎస్ఐ నేషనల్ అవార్డు

### వరుసగా నాలుగోసారి నేషనల్ అవార్డు కైవసం
### హర్షం వ్యక్తం చేసిన ఎండి దానకిషోర్



హైదరాబాద్, డిసెంబరు 2 ప్రభాతవార్త : జలమండలికి ఈ యేడాది మరోసారి పురస్కారం వచ్చింది. పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పిఆర్ఎస్ఐ) నేషనల్ అవార్డు 2023 జలమండలి గెలుచుకుంది. పిఆర్ఎస్ఐ నిర్వహించిన ఇంటర్నేషనల్ పబ్లిక్ రిలేషన్స్ ఫెస్టివల్ 2023లో కాఫీ టేబుల్ బుక్ కేటగిరిలో రెండో బహుమతి లభించింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఇతర మల్టినేషనల్ కంపెనీలతో పోటీ పడి అవార్డును దక్కించుకుంది. ఈ అవార్డు ప్రధాన కార్యక్రమం నవంబరు 27న ఢిల్లీలో జరిగింది. ఈ పురస్కారం రావటంపై ఎండి దానకిషోర్ హర్షం వ్యక్తం చేశారు. ఖైరతాబాద్‌లోని ప్రధానల కార్యాలయంలో పిఆర్‌ఓ సుభాష్, ఓఎస్‌డి పిఆర్‌ఓ మనోహరాచారి పురస్కారాన్ని ఎండికి శనివారం అందించారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. గత యేడాది సైతం పిఆర్ఎస్ఐ నిర్వహించిన పోటీల్లో జలమండలికి రెండు అవార్డు దక్కాయి. వివిధ కేటగిరిల్లో నిర్వహించిన పోటీల్లో ఉత్తమ కమ్యునికేషన్ క్యాంపేయిన్, ప్రజా అవగాహన విభాగాల్లో జలమండలి మొదటి, మూడో బహుమతి గెలుచుకుంది. జలమండలి పిఆర్ఎస్‌న నేషనల్ అవార్గు గెలుచుకోవడం వరుసగా ఇది నాలుగోసారి కావడం విశేషం. కాగా జలమండలి ఈ యేడాది ఇప్పటికే నాలుగు అవార్డులు గెలుచుకుని. మార్చి 18న వరల్ట్ వాటర్ మే 1న ఉత్తమ యాజమాన్య, జూలై 5న పొల్యుషన్ కంట్రోల్ బోర్డు, ఆగస్టు 1న గ్లోబల్ ఇన్నోవేషన్ ఇన్ వాటర్ టెక్నాలజీ అవార్డులు వచ్చాయి. తాజా అవార్డులతో మొత్తం జలమండలి ఈ యేడాది ఐదు పురస్కారాలు తమ ఖాతాలో వేసుకుంది. ఈ కార్యక్రమంలో ఫిల్మ్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ పిఆర్‌ఓ మధుసూధన్ పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని కలిసిన సత్యం శ్రీరంగం

కూకట్‌పల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త : టిపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సత్యం శ్రీరంగం కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన తీర్పుతో తెలంగాణ రా ష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ రథసారధి, తెలంగాణ ప్రజల్ని బానిస సంకెళ్ల నుంచి విముక్తి చేస్తున్న ప్రియతమ నాయకులు పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని చెప్పారు. కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని బలపరిచారని ఈ సందర్భంగా వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## బీసీనే సిఎం చేయాలని ఆనాడు కోదండరాం, హరగోపాల్ ఎందుకు అడగలేదు

తెలంగాణ బిసి సిఎం సాధన సమితి ఛైర్మన్, ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న గాలి వినోద్‌కుమార్

సైఫాబాద్, డిసెంబరు 2 ప్రభాతవార్త: మలిదశ తెలంగాణ ఉద్యమంలో సామాజిక, ప్రజాస్వామ్య దోహ్రులు ప్రొఫెసర్ ఎం.కోదండరామ్, ప్రొఫెసర్ జి.హరగోపాల్‌అని, అసలు తెలంగాణ వస్తే చాలు ఎవరు సిఎం అయినా పరవాలేదనడంతో సిఎంగా కెసిఆర్ ప్రమాణస్వీకారం చేశారని తెలంగాణ బిసి సిఎం సాధన సమితి ఛైర్మన్, ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసినే సిఎంగా చేయాలని ఆనాడు ఎందుకు వారు అడగలేదని ప్రశ్నించారు. ఉమ్మడి ఎపిలో 40 ఏళ్ళపాటు రెడ్డిలే సిఎంగా పనిచేశారని, నేడు కూడా టి-పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని సిఎంగా చేయాలని కోదండరామ్, హరగోపాల్ కోరాడం దారుణమన్నారు. బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టిలను సిఎంగా చేయమని వారు ఎందుకు కోరడం లేదని ప్రశ్నించారు. ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చినా బిసినే సిఎంగా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అరశాతం ఉన్న వెలమలు, 5 శాతం ఉన్న రెడ్లు రాష్ట్రాన్ని పాలిస్తే 52 శాతం ఉన్న బిసిలు రాజ్యాధికారానికి అర్హులు కారా ? ఆయన ప్రశ్నించారు. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే హక్కు కోదండరామ్, హరగోపాల్‌కు లేదన్నారు. వచ్చే ఫలితాల్లో బిసిని సిఎంగా చేయకపోతే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టిలు ఏకమై అగ్రవర్ణ పార్టీలను చిత్తుగా ఓడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సమితి కన్వీనర్లు డా.చొప్పరి శంకర్‌ముదిరాజ్, నాగుల శ్రీనివాస్‌యాదవ్, ఓం ప్రకాష్, సాయికిషోర్, వెంకటేష్, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఉప్పల్ బిఆర్ఎస్ అభ్యర్థి బిఎల్ఆర్



నాచారం, డిసెంబర్ 2 ప్రభాతవార్త: ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి నాంపల్లిలో ఉన్న ప్రముఖ యూసుఫేన్ దర్గాను మైనార్టీ నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఎన్నికల ఫలితాల్లో ఉప్పల్ నియోజక వర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ భారి మెజార్టీతో గెలుపొందాలని కోరడం జరిగిందని బిఎల్ఆర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు బద్రుద్దీన్,నాయకులు కటార్ల భాస్కర్, గ్రేటర్ నాయకులు సాయిజన్ శేఖర్, మహబూబ్, బాల్ రెడ్డి, రాజి రెడ్డి,మక్బూల్, సయ్యద్, షేక్ రఫీక్,నజీర్ ఖాదర్, ఇర్ఫాన్, జియా, అక్రమ్, హాజీ, ముధసీర్ గౌస్,కోటీ తధితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగాలలో రాణించాలి : బచినేపల్లి శేఖర్ బాబు



సికింద్రాబాద్ పబ్లిక్ స్కూల్ స్పోర్ట్స్‌డేలో ప్రసంగిస్తున్న బచినేపల్లి శేఖర్ బాబు

కంటోన్మెంట్, డిసెంబర్ 2 ప్రభాతవార్త: విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగాల్లో ప్రతిభకనబర్చి జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో రాణించాలని భువనగిరి పర్వత రోహణ శిక్షణా స్కూల్ అధ్యక్షులు బచినేపల్లి శేఖర్ బాబు పిలుపునిచ్చారు. వెస్ట్ మారేడ్‌పల్లిలోని దీ సికింద్రాబాద్ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో శనివారం ఏఓసి సెంటర్‌లోని గజరాజు స్టేడియంలో నిర్వహించిన ససమన్వయ్ స్పోర్ట్స్‌డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు ఉపాధ్యాయులు, ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. విద్యార్థులు విద్యాపరంగా అభివృద్ధి చెంది సమాజాభివృద్ధి కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్,కార్యదర్శి పి.జో్యతి మధుసూదన్ రావ్, డైరెక్టర్లు శిల్పా రవి,సరస్వతీ, పూజా, జి.ఎం.ఉపేందర్ రవి, ఛీఫ్ ఆపరేషన్ ఆఫీసర్ విజయ్ శంకర్, అకాడమిక్ డైరెక్టర్ ఎం.ఎం.అగస్టిన్, ప్రిన్సిపాల్ జె.సుజాత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ రకాల క్రీడా పోటీల్లో పాల్గొన్న విజేతలకు బహుమతులు, ప్రశంసపత్రాలు, మెమోంటోలను అందజేశారు.

## నేడు ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తి.. 2 గంటలలోపు ఫలితం

### ఎన్నికల అధికారి వి.విక్టర్



గోషామహల్,డిసెంబర్ 2 ప్రభాతవార్త: అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన ఘట్టమైన ఓట్ల లెక్కింపునకు అవసరమైన అన్ని ఏర్పాట్ల అధికారులు చేపట్టారు.నవంబర్ 30 తేదిన ఎన్నికలు జరగగా పోలైన ఓట్లు లెక్కింపును డిసెంబర్ 3వ తేదిన ఉదయం ఎనిమిది గంటల నుంచి ప్రారంభిస్తామని గోషామహల్ నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్‌అధికారి వి.విక్టర్‌తెలిపారు.గోషామహల్ నియోజకవర్గంలో మొత్తం 2లక్షల70వేల1పై చిలుకు ఓట్లకు గాను,1లక్షల49వేల342ఓట్లు నమోదైన విషయమే పోలైన ఓట్లలో80వేలపై చిలుకుఓట్లు పురుష్యులువేయగా,మహిళలు69వేలపైగా ఓట్లు వేశారు.ఓట్లలెక్కింపు కోఠి ఉమెన్స్ కళాశాల ఆవరణలోని ఆడిటోరియంలో పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాటు పూర్తిచేశారు.14టేబుళ్ల ద్వారా17 రౌండలలో ఈఓట్ల లెక్కింపును పూర్తి చేస్తామని ఆర్.ఓ వి.విక్టర్ తెలిపారు.అనంతరం ఈవీఎంలలో పోలైన ఓట్ల లెక్కింపును ప్రారంభిస్తామన్నారు.కౌటింగ్‌హాల్‌లో ఏజెంట్లు కూర్చునేందుకుగాను అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.ఈవిఎంలను కట్టుదిట్టమైన భద్రత వలయంలో భద్రపర్చినట్లు వివరించారు. కౌటింగ్‌హాల్‌లోకి అభ్యర్దులు,వారి ఏజెంట్లు,కౌటింగ్ ఏజెంట్లు సిబ్బందికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు.ఈ ఓట్ల లెక్కింపు ఉదయం 8 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 2 గంటల లోపు ముగిసేవిధంగా చూస్తామన్నారు. ఎన్నికల పర్యవేక్షులు మల్లెముకో ఉపాధ్యాయ సమక్షంలో భద్రపర్చి తాళాలు తెరవనున్నట్లు చెప్పారు.ఎన్నికల లెక్కింపు సిసికెమోరాలను అమర్చినట్లు చెప్పారు.ముందుగా 411 పోస్టల్ బ్యాలెట్లు లెక్కింపు ప్రారంభించడం జరుగుతుందని ఆర్.ఓ వి.విక్టర్ తెలిపారు.నగర పోలీసు కమీషనర్ సందీప్ శాండిల్య కోఠిలోని ఓట్ల లెక్కింపు కౌటింగ్ హాల్‌ను పర్యవేక్షించారు.

## ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలు చేయాలి : పులి కల్పన



ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలుకు గోడ పత్రికను అవిష్కరిస్తున్న డిబిఎఫ్ ప్రతినిధులు

అడ్డగుట్ట, డిసెంబర్ 2 ప్రభాతవార్త: దేశ వ్యాప్తంగా ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని, భారత రాజ్యాంగంలో మనుదర్మ శాస్రాన్ని అమలు చేయాలని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన పిలుపునిచ్చారు. దళిత, బహుజన, ఫ్రంట్ డిబిఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేదీన ఢిల్లీలో నిర్వహించ తలపెట్టనున్న కార్యక్రమాన్ని విజయంతం చేయాలని ఏర్పాటు చేసిన గోడపత్రికను శనివారం అడ్డగుట్టలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత దళితులపై పెద్ద ఎత్తున దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులకు రక్షణ కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏకమైయ్యాయన్నారు. భారత రాజ్యాంగ హక్కులను అమలు చేయడానికి మోడీ ప్రభుత్వం నిర్ల క్ష్యం చేస్తుందన్నారు. అదే విధంగా ఎసీ్స,ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని ఎత్తి వేయాలని కుట్రపన్నుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ ప్రతినిధులు సూర్య, భవానీ తదితరులు పాల్గొన్నారు.

## సూరారంలో డ్రగ్స్ తయారు చేస్తున్న ముఠా అరెస్ట్

జీడిమెట్ల, డిసెంబర్ 2, ప్రభాతవార్త : సూరారంలో డ్రగ్స్ తయారు చేస్తున్న ముఠాను తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో అధికారులు శనివారం అరెస్ట్ చేశారు. సూరారం పోలీసులతో పాటు సంయుక్త ఆపరేషన్ చేసి ముఠా సభ్యులను పట్టుకున్నట్లు యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీ గుమ్మి చక్రవర్తి తెలిపారు. ఈ దాడిలో డ్రగ్స్ తయారు చేస్తున్న ముగ్గురు నిందితులు, వారి నుంచి 60 గ్రాముల క్రిస్టల్ మేథాంఫెటమైన్, 700 ఎంఎల్ లిక్విడ్ మెథాంఫెటమైన్ డ్రగ్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుబడ్డ డ్రగ్స్ విలువ సుమారు రూ. 50లక్షలు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డ్రగ్స్ తయారు చేస్తున్నవారిలో ప్రధాన నిందితుడు కె.శ్రీనివాస్‌గా గుర్తించామన్నారు. అతను ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ నగరంలో గాజులరామారంలో నివాసం ఉంటున్నాడు. నిందితుడు శ్రీనివాస్‌కు డ్రగ్స్ తయారీపై అవగాహన ఉంది. 2013లో ఓ పరిశ్రమలో డ్రగ్స్ తయారు చేయగా, నార్కోటిక్స్ బ్యూరో అధికారులు జైలుకు పంపారు. జైలు నుంచి బయటికి వచ్చాక నరసింహరాజు, మణికంఠతో కలిసి సూరారంలో ఒక ఇంట్లో డ్రగ్స్ తయారు చేయడం మొదలుపెట్టారు. ఈ ముగ్గురూ కలిసి గత రెండేళ్ళుగా డ్రగ్స్ తయారు చేసి వివిధ ప్రాంతాల్లో విక్రయిస్తున్నారు. లిక్విడ్ మెథాంఫెటమైన్ తీసుకొని ప్రాసెస్ చేసి డ్రై చేస్తే క్రిస్టల్ మెథాంఫెటమైన్ డ్రగ్ తయారవుతుంది.

అలా తయారు చేసిన మాదకద్రవ్యాలను వివిధ ప్రాంతాలలో విక్రయించారు. సోషల్‌మీడియా ద్వారా విక్రయాలు కొనసాగించారని ఎస్పీ వివరించారు. అదుపులోకి తీసుకున్న ముగ్గురు నిందితులపై పీడీయాక్ట్ నమోదుకు ప్రతిపాదన చేసినట్లు ఎస్పీ వెల్లడించారు.

## అట్టహాసంగా ప్రాజెక్ట్ బేస్డ్ లెర్న్

జీడిమెట్ల, డిసెంబర్ 2, ప్రభాతవార్త : అపురూపకాలనీలోని టివిఆర్ మోడల్ హై స్కూల్ పిబిఎల్ (ప్రాజెక్ట్ బేస్డ్ లెర్న్) శనివారం అట్టహాసంగా జరిగింది. టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టి.వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కెమికల్ టెక్నాలజీ రిటైర్డ్ అసోసియేట్ ప్రొఫెసర్ లలితా కుమారి నెల్సన్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కాంపిటేషన్‌లో టివిఆర్ మోడల్ స్కూల్, సత్యవాణి విద్యానికేతన్ చింతల్ బచ్పన్, సూరారం బచ్పన్, టివిఆర్ గీతాంజలి, చింతల్ టివిఆర్ హై స్కూల్ ఈ ఆరు స్కూల్స్ నుండి 4వ తరగతి విద్యార్థినీ విద్యార్థులు సందేఖ శాస్త్ర సబ్జెక్టుకు సంబంధించిన విషయపరిజ్ఞానంపై నమూనాలను తయారు చేసి వివరించారు. భారతదేశ ఔన్నత్యం గురించి తెలిపే 15 మంది భారత రాష్ట్రపతుల వేషధారణలో అందరిని ఆకట్టుకున్నారు. సోషల్ ప్రాజెక్ట్‌లో భాగంగా ట్రాన్స్పోర్ట్, కమ్యూనికేషన్ స్కిల్స్ ఫిజికల్ ఫీచర్స్ ఆఫ్ ఇండియా సూర్యని చుట్టూ ఉన్న గ్రహాల కూటమి భారత దేశపు రాష్ట్రాల ప్రాముఖ్యత వ్యవసాయ పంటలు సారవంత భూమి వివరాలు పాడి పరిశ్రమ ఉత్పత్తులు మొదలగు వాటి గురించి చిన్నారులు అద్భుతంగా వివరించారు. సందర్శించడానికి వచ్చిన తల్లిదండ్రులు తమ పిల్లలు తయారు చేసిన నమూనాలను ఈ పిబిఎల్ విధానం ద్వారా తమ చిన్నారులకు ఉత్తమమైన శిక్షణ ఇస్తున్న టివిఆర్ యజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. పిబిఎల్ నిర్వహించి నిష్ణాదులుగా తీర్చిదిద్దిన అధ్యాపక బృందాన్ని విద్యార్థిని విద్యార్థులను టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టి.కోటిరెడ్డి అకాడమిక్ డైరెక్టర్ సురా రవిచంద్రరెడ్డిలు అభినందించారు.

## కంప్యూటర్ సైన్ ద్వారా విజ్ఞానాన్ని పెంచుకోవచ్చు

### ప్రొఫెసర్ వెంకటదాసు



కార్యక్రమంలో పాల్గొన్న ప్రొఫెసర్ వెంకటదాస్ తదితరులు

హైదరాబాద్, డిసెంబరు 2 ప్రభాతవార్త: కంప్యూటర్ సైన్ ద్వారా విజ్ఞానాన్ని పెంచుకోవడంతో విజయతీరాలకు చేరుకుంటారని ఉస్మానియా విశ్వవిద్యాలయం అసోసియేట్ ప్రొఫెసర్ వెంకటదాస్ అభిప్రాయపడ్డారు. శనివారం అవంతి పీజీ కళాశాల(దిల్‌సుఖ్‌నగర్) కళాశాల ఆధ్వర్యంలో ఫేర్వెల్ పార్టీ కార్యక్రమం నారాయణగూడలో జరిగింది. అవంతి విద్యాసంస్థ హెచ్‌ఆర్ డైరెక్టర్ డాక్టర్ జయప్రద అతిథులకు స్వాగతం పలుకగా కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు విద్యాసంస్థ గురించి వివరించారు. గౌరవ అతిథిగా హాజరైన సైబర్‌ట్రీట్ ఇన్వెస్టిగేషన్ హెచ్‌ఆర్ అనాలిస్ట్ కార్తికేయ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఊహాత్మక ఆలోచన పంథాని అలవర్చుకోవాలని అన్నారు. సామాజిక మాధ్యమాలను ఉపయోగించే విషయంలో జాగురకతతో ఉండాలని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు విజ్ఞానాన్ని తన మేధస్సులో ఉన్న 'గూగుల్ డ్రైవ్'లో నిక్షిప్తం చేసుకోవాలని అన్నారు. ప్రత్యేక అతిథిగా హాజరైన ఎం.దుర్గ మాట్లాడుతూ బాల్యంలో గమనించిన గొంగళిపురుగు, సీతాకోకచిలుక మారిన రూపాంతరం గురించి చెప్పి విద్యార్థులు తమ కౌశలంతో సీతాకొకచిలుకలలా ఎగరాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యాసంస్థ తరపున అతిథులను ఘనంగా సత్కరించారు. ప్రొఫెసర్ సరళాదేవి వందన సమర్పణ చేయగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.

## భారీ పోలీస్ బందోబస్తు

బేగంబజార్,డిసెంబర్ 2 ప్రభాతవార్త: గ్రేటర్‌హైదరాబాద్ మహానగరంలో ఆదివారం జరిగే ఓట్ల లెక్కింపులో భాగంగా గోషామహల్, నాంపల్లి నియోజకవర్గాలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగుండా నగర పోలీస్ కమీషనర్ సందీప్ శాండిల్య ఆద్వర్యంలో ఐదుజోన్ల డిసిపి పరుధుల్లో భారీపోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. గోషామహల్ నియోజకవర్గంలోని కోఠి ఉమెన్స్ కళాశాలలో గోషామహల్ నియోజకవర్గం ఓట్ల లెక్కింపు కొనసాగుతుంది.అదేవిధంగా నాంపల్లిలోని ఎగ్జిబిషన్ మైదానంలో చార్మినార్,యాకుత్‌పురా నియోజకవర్గాలకు చెందిన ఓట్ల లెక్కింపుకొనసాగుతుంది.లాల్ బహుదూర్ స్టేడియంలో కార్వాన్,నాంపల్లి నియోజకవర్గాలకు చెందిన అసెంబ్లీ ఓట్ల లెక్కింపు కొనసాగుతుంది. ఈ సంద ర్భంగా ఎలాంటి అవాంచనీయసంఘటనలు జరుగకుండా సెంట్రల్‌జోన్, వెస్ట్‌జోన్,ఈస్టుజోన్ డిసిపిలు ఆద్వర్యంలో ఎసిపిలు, ఆయా పోలీస్‌స్టేషన్లకు చెందిన ఇన్‌స్పెక్టర్లు తమ అదనపు పోలీసు సిబ్బందితో కలిసి ప్రత్యేక పోలీసు బందోబస్తును ఏర్పాటుచేశారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఇలాంటి ఇబ్బందులు కలుగకుండా నిఘా పెట్టేందుకుగాను స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్‌స్ట్రైకింగ్‌ఫోర్స్‌లను రంగంలోకి దింపుతున్నారు.

## తార్నాక గణేష్ టెంపుల్‌లో ప్రత్యేక పూజలు

తార్నాక, డిసెంబర్ 2 ప్రభాతవార్త: తార్నాకలోని ప్రముఖ గణేష్ టెంపుల్‌లో శనివారం శ్రీవైష్ణవి మూవి మేకర్స్ చిత్రం బృందం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిఖిల్ తేజా ఫిలీం వెంకి వర్సెస్ నాగ్ సినిమా నిర్మాతలు మల్లిగారి ప్రవీణ్ కుమార్, గౌడెల్లి కొండల్ రెడ్డి,కో ప్రొడ్యూసర్ మల్లిగారి మహేందర్, డైరెక్టర్ నిఖిల్‌తేజ క్లాప్ కొట్టి షూటింగ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హీరో ఆకాష్ (నర్సింగ్) హీరోయిన్ శివాణిలతో కలిసి చేస్తున్న మొట్టమొదటి సినిమా అన్నారు. కామెడీ, ఫ్యామిలీ ఎంటర్ టైన్ మెంట్ ప్రధాన ఇతి వృత్తంగా ఈ సినిమా చేస్తున్నామని అందరు ఆదరించాలని కోరారు. చిన్న సినిమాలను అందరు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కోడైరెక్టర్ వికాస్, మ్యూజిక్ డైరెక్టర్ సుధా, శ్రీనివాస్, రమేష్, నటుడు అంజిమామతో పాటు బృందం పాల్గొన్నారు.

## బీసీ రాజ్యాధికార సమితి పోలీస్ అధికారుల సంఘం ఉపాధ్యక్షుడిగా రవీందర్‌కుమార్

చిక్కడపల్లి, డిసెంబరు 2 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర బీసీ రాజ్యాధికార సమితి పోలీసు ఎంప్లాయిస్ సంఘం ఉపాధ్యక్షుడిగా రవీందర్‌కుమార్ నియమితులయ్యారు. ఈమేరకు సమితి అధినేత దాసుసురేశ్ బాగ్‌లింగంపల్లిలోని కేంద్రంలో కార్యాలయంలో నియామకపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన రవీందర్‌కుమార్ మాట్లాడుతూ బీసీలకు సంబంధించిన న్యాయమైన సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని, బీసీలకు దక్కాల్సిన హక్కులను అందే విధంగా తనవంతు కృషి చేస్తానన్నారు.

## లోయర్‌ట్యాంక్‌బండ్ కట్టమైసమ్మ ఆలయంలో అంజన్‌కుమార్‌యాదవ్ పూజలు




చిక్కడపల్లి, డిసెంబరు 2ప్రభాతవార్త: లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని పవిత్రమైన కనకాల కట్టమైసమ్మ దేవాలయాన్ని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, ముషీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఎం.అంజన్‌కుమార్‌యాదవ్ శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీసులు తీసుకున్నానని, ఆదివారం జరిగే కౌంటింగ్‌లో తనకు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వేడుకోవడం జరిగిందని, రాష్ట్రంలో తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని కోరుకోవడం జరిగిందని అంజన్‌కుమార్‌యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి భూపతిరెడ్డి, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్, కాంగ్రెస్ నేతలు జానకి సుధాకర్, శశిధర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సుధీర్‌రెడ్డి విజయం సాధించాలని హనుమాన్ దేవాలయంలో పూజలు



సుధీర్‌రెడ్డికి స్వామి వారి ప్రసాదాన్ని అందజేస్తున్న రఘుమారెడ్డి

**సైదాబాద్, డిసెంబరు 2 ప్రభాతవార్త:** ఎల్‌బినగర్ ఎమ్మెల్యేగా మరోసారి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి విజయం సాధించాలని కోరుతూ కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవస్థానం పాలక మండలి చైర్మన్ నల్ల రఘుమారెడ్డి శనివారం దేవాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి ప్రసాదాన్ని సుధీర్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా రఘుమారెడ్డి మాట్లాడుతూ సుధీర్‌రెడ్డి ఎమ్మెల్యేగా మరోసారి స్వామి వారి ఆశీర్వాదంతో ఘన విజయం సాధించనున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు మధు సాగర్, శ్రీనివాస్ యాదవ్ నాయకులు సుంకోజు కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో, మహేశ్వరం నియోజకవర్గంలో బిజెపి గెలవాలి : కొలను శంకర్‌రెడ్డి

**సరూర్‌నగర్, డిసెంబర్ 2 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గం నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన అందెల శ్రీరాములు యాదవ్ గెలుపు కోసం పని చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు అదే విధంగా బిజెపికి ఓటు వేసిన ఓటర్లకు రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు, సింగిల్ విండో మాజీ చైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గంలో, రాష్ట్రంలో బిజెపి విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సారి రా ష్ట్రంలో బిజెపి మెరుగైన ఫలితాలు సాధిస్తుందని శంకర్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఘనంగా అమ్మవారి వార్షికోత్సవ వేడుకలు



అమ్మవారికి నిర్వహిస్తున్న బండారి లక్ష్మారెడ్డి, కార్పోరేటర్ దేవేందర్‌రెడ్డి

**నాచారం, డిసెంబర్ 2 ప్రభాతవార్త:** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని కెఎల్ రెడ్డినగర్‌లోని శ్రీదుర్గా మాత అమ్మవారి వార్షికోత్స వ వేడుకలకు ఉప్పల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డితో పాటు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ హ్యాట్రిక్ ఖాయం : జిన్నారం

**ఎల్‌బినగర్, డిసెంబర్ 2 ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిఆర్‌ఎస్ పార్టీ హ్యాట్రిక్ సాధించడం ఖాయమని చైతన్యపురి డివిజన్ మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి 3వసారి విజయం సాధించాలని కోరుతూ శనివారం జిన్నారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజలసంక్షేమాన్ని కోరుతూ అనేక పథకాలు ప్రవేశ పెట్టిన కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు బలపరుస్తారని ఆశాభవం వ్యక్తం చేశారు. ప్రజలు బిఆర్‌ఎస్ పార్టీకి పట్టం కట్టి ఆశీర్వదిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పవన్ కుమార్, వీరన్న యాదవ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కోషియాస్కో పర్వతాన్ని అధిరోహించిన తెలంగాణకు చెందిన భూక్యానాయక్..

**నేరేడ్‌మెట్ డిసెంబర్ 2 ప్రభాత వార్త:** ఆస్ట్రేలియాలోనే అతి పెద్దదైన కోషియాస్కో పర్వతాన్ని తెలంగాణకుచెందిన భూక్యా నాయక్ అధిరోహించి జాతీయ పతాకం ప్రదర్శించడం ఎంతో సంతోషకమరమని రాచకొండ సిపి డి.ఎస్ చౌహాన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం రాచకొండ పోలిస్ కమీషనరేట్ లో సీపి డిఎస్.చౌహాన్ భూక్యా నాయక్‌ను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్వతాలు ఎక్కడం ఎన్నో సవాళ్ళతో కూడుకుందని, అక్కడి వాతావరణాన్ని తట్టుకొని పర్వతాలను అధిరోహించడం గొప్ప విషయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని పర్వతాలను అధిరోహించి దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరుతేవాలని ఆకాంక్షించినట్లు తెలిపారు.



భూక్యానాయక్‌ను అభినందిస్తున్న రాచకొండ సిఇ డి.ఎస్ చౌహాన్..

## నాంపల్లి దర్గాలో బిఎల్‌ఆర్ ప్రార్థనలు

**ఉప్పల్, డిసెంబరు 2 ప్రభాతవార్త :** నగరంలోని నాంపల్లి దర్గాలో బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి శనివారం పలువురు మైనార్టీ నేతలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తెలంగాణలో ఆదివారం జరిగే ఎన్నికల ఫలితాల్లో బిఆర్‌ఎస్ పార్టీ విజయం సాధించాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. బిఆర్‌ఎస్ పార్టీతోనే తెలంగాణ ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఉప్పల్‌లో బిఆర్‌ఎస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు. అనంతరం దర్గాలో దట్టీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మైనార్టీ సెల్ నేతలు బద్రుద్దీన్, రాష్ట్ర నేతలు సాయిజెన్ శేఖర్, కటార్ల భాస్కర్, మహబూబ్, బాల్‌రెడ్డి, రాజిరెడ్డి, మక్బూల్, సయ్యద్ షేక్ రఫీక్, నజీర్, ఇర్ఫాన్, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## నగేష్ మృతదేహానికి పరమేశ్వర్‌రెడ్డి నివాళి



నగేష్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పిస్తున్న పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, డిసెంబరు 2 ప్రభాతవార్త :** ఉప్పల్‌లోని గొరిగె పెద్ద నరసింహా అల్లుడు కె.నగేష్ మరణవార్త తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను శనివారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎం.పరమేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నగేష్ కుటుంబానికి తనవంతు సహకారం ఉంటుందన్నారు. వారిని ఓదార్చి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## విజయం సాధించాలని హనుమాన్ దేవాలయంలో మధుయాష్కీ పూజలు



కర్మన్‌ఘాట్ దేవాలయంలో పూజలు నిర్వహించిన మధుయాష్కి తదితరులు

**సైదాబాద్, డిసెంబరు 2 ప్రభాతవార్త:** ఎల్‌బినగర్ ఎమ్మెల్యేగా విజయం సాధించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కీ శనివారం కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ అర్చకులు ఆయనకు ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, నాయకులు శ్రీపాల్‌రెడ్డి, గోపాల్ ముదిరాజ్, బద్రి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేటలోని వాసవి కన్యాకాపరమేశ్వరి ఆలయంలో లక్ష పుష్పార్చన : ఉప్పల



పుష్పార్చన కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

**ఎల్‌బినగర్, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** కొత్తపేటలోని వాసవి కన్యాకా పరమేశ్వరి దేవాలయంలో శనివారం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ మహిళా విభాగం నేతృత్వంలో నిర్వహించిన లక్ష పుష్పార్చన శ్రీవామన ఆశ్రమ మహా స్వామీజీ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సుమారు 500 మంది మహిళలు పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐవిఎఫ్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల స్వప్న దంపతులు, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్తా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చనీద భాగ్యలక్ష్మి, శైలజ, మణిమాల, అనిత, జయశ్రీ, అర్చన, వీణకుమారి, పబ్బా చంద్రశేఖర్, కటకం శ్రీనివాస్, ముత్యాల సత్తయ్య, కట్ట రవికుమార్, బోనగిరి శ్రీనివాస్, శంబు పాండయ్యగుప్తా, ప్రసాద్, శ్రీధర్ పాల్గొన్నారు.

## అందెల గెలవాలని యాదాద్రిలో పూజలు



యాదాద్రిలో అందెల ప్ల కార్డులను ప్రదర్శిస్తున్న యువమోర్చా నేతలు

**సరూర్‌నగర్, డిసెంబర్ 2 ప్రభాతవార్త:** మహేశ్వరం బిజెపి అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ విజయం సాధించాలని కోరుతూ యువమోర్చా నాయకులు యాదాద్రి నర్సింహ స్వామి ఆలయంలో పూజలు చేశారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నుండి తుమ్మల రమేష్ ముదిరాజ్, మహేష్, శ్రీధర్, మణికంఠలు యాదాద్రికి తరలివెళ్ళి నరి ్సంహ స్వామిని దర్శించుకొని అందెల గెలవాలని మొక్కుకున్నారు. గుట్టపై ఎన్నికల ప్రచారానికి ఉపయోగించిన ప్ల కార్డులను ప్రదర్శించి ఆయన గెలవాలని ఆకాంక్షిం చారు.

## జల్‌పల్లిలో అయ్యప్ప మహాపడి పూజ



అయ్యప్ప హారతి తీసుకుంటున్న సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, డిసెంబర్ 2 ప్రభాతవార్త:** జల్‌పల్లి మున్సిపాలిటీలోని జల్‌పల్లి గ్రామంలో శనివారం అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా జరిగింది. సూరెడ్డి గోపాల్‌రెడ్డి స్వామి నిర్వహించిన ఈ పూజా కార్యక్రమానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ బిఆర్‌ఎస్ అభ్యర్థి పి.సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూరెడ్డి కృష్ణారెడ్డి, సూరెడ్డి జంగారెడ్డి, సూరెడ్డి సత్తిరెడ్డి, యాంజాల జనార్ధన్, కెంచె లక్ష్మీనారాయణ, శంకర్, కాట్రగడ్డ వాసుబాబు, నాగేశ్, యాంజాల అర్జున్‌లతో పాటు అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు సంబంధించి మలక్‌పేట నియోజకవర్గం ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు

**మలక్‌పేట, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** మలక్‌పేట నియోజకవర్గం ఎన్నికలకు సంబందించి ఓట్ల లెక్కింపు కార్యక్రమంకోసం సంబంధిత అధికారాలు అన్ని ఏర్పాట్లు చేశారు. నియోజకవర్గానికి సంబందించి ఓట్ల లెక్కింపు కార్యక్రమన్ని అంబర్‌పేట ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేశారు. ఇవిఎంలలో నమోదు అయ్యి ఓట్ల లెక్కింపు కోసం ప్రతి రౌండుకు 14 టేబుళ్లను ఏర్పాటు చేయనున్నారు. మలక్‌పేట నియోజకవర్గంలో మొత్తం 300ల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో మొత్తం 3,17,866 మంది ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 1,60,880, మహిళలు 1,56,972, ఇతరులు 14 మంది ఉన్నారు. మొత్తం ఓట్ల లెక్కింపు కార్యక్రమం 22 రౌండ్లకు పూర్తవుతుందని అదికారులు భావిస్తున్నారు.

**మలక్‌పేట నియోజకవర్గంలో 41.32 శాతం పోలింగ్...** మలక్‌పేట నియోజకవర్గంలో 41.32 శాతం పోలింగ్ నమోదు అయింది. నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు, 3,17,866 మంది ఉండగా వారిలో 1,31,354 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 67,482 మంది పురుషులు, 63,872 మంది మహిళా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మలక్‌పేట నియోజకవర్గంలో పోలింగ్ శాతం తగ్గడంతో అభ్యర్థులు టెన్షన్‌కు గురువుతున్నారు. మలక్‌పేటలో 'లక్' ఎవ్వరిని వరిస్తుందోనని అభ్యర్థులు ఎదురు చూస్తున్నారు. మలక్‌పేట నియోజకవర్గం నుంచి ఎంఐఎం అభ్యర్థిగా అహ్మద్ బలాల, కాంగ్రెస్ అభ్యర్థిగా షేక్ అక్బర్, బిఆర్‌ఎస్ అభ్యర్థిగా తీగల అజిత్‌రెడ్డి, బిజెపి అభ్యర్థిగా సంరెడ్డి సువేందర్‌రెడ్డి, బిఎస్‌పి అభ్యర్థిగా ఎ.రమేష్ తదితరులు పోటీలో ఉన్నారు. మొత్తం 27 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ప్రధాన అభ్యర్థులు గెలుపుపై ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు.

## సిఎం కెసిఆర్‌తో బండారి లక్ష్మారెడ్డి బేటి



సిఎం కెసిఆర్‌తో బేటి అయిన బండారి లక్ష్మారెడ్డి, శ్రీధర్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, డిసెంబరు 2 ప్రభాతవార్త :** ఉప్పల్ బిఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, పార్టీ ఇంచార్జీ రావుల శ్రీధర్‌రెడ్డి శనివారం ప్రగతిభవన్‌లో సిఎం కెసిఆర్‌తో బేటి అయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్‌లో బిఆర్‌ఎస్ జెండా ఎగురవేస్తామని తెలిపారు. పార్టీ కోసం నేతలంతా కలిసికట్టుగా పనిచేశారని, పార్టీ విజయం సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారం సరళి, ఓటింగ్ తీరు వివరాలను సిఎం కెసిఆర్‌కు వివరించారు. పార్టీ ఇంచార్జీ రావుల శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్‌ఎస్ పార్టీ నేతలంతా శక్తి వంచన లేకుండా పనిచేశారని, పార్టీ గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి గెలుపు ఖాయం: రాజు ముదిరాజ్



సబితారెడ్డిని కలిసిన పాలమూరి రాజు ముదిరాజ్ తదితరులు

**సరూర్‌నగర్, డిసెంబర్ 2 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గం నుండి బిఆర్‌ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి గెలుపు తథ్యమని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31వ డివిజన్ పార్టీ ఇంఛార్జి, కార్పొరేటర్ రాజు ముదిరాజ్, విజయలక్ష్మిలు తెలిపారు. శనివారం రాజు ఆధ్వర్యంలో పలువురు సబితారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి మిఠాయిలు అందజేసి ముందుస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేసిన సబితమ్మనే ప్రజలు ఈ ఎన్నికల్లో ఆదరించి ఓటేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అభిమన్యు, రామ్మూర్తి, వంశీ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రామంతాపూర్ కామాక్షిపురం నల్ల పోచమ్మ ఆలయ వార్షికోత్సవం

**రామంతాపూర్, డిసెంబరు 2 ప్రభాతవార్త :** రామంతాపూర్ కామాక్షిపురంలోని శ్రీ నల్ల పోచమ్మ, రేణుక ఎల్లమ్మ ఆలయం వార్షికోత్స వం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన పూజ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ కక్కిరేణి చేతన, బండారు శ్రీవాణి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించే అమ్మవారి వార్షికోత్స వానికి వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు పాల్గొంటారని తెలిపారు. ఆనందోత్స వాలో ఉత్స వాలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చింతోజు శ్రీనివాసాచారి, కాలనీ అధ్యక్షుడు దుర్గేష్, మాజీ అధ్యక్షుడు రవి, కాలనీ నేతలు పాల్గొన్నారు.

## మినీ శిల్పారామంలో నాట్య ప్రదర్శనలు



మినీ శిల్పారామంలో కూచిపూడి నాట్య ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులు

**ఉప్పల్, డిసెంబరు 2 ప్రభాతవార్త :** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం అర్చన శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక కౌతం, బ్రహ్మాంజలి, ముద్దుగారే యశోధ, రామాయణ శబ్దం, కృష్ణజనన శబ్దం, అష్టలక్ష్మి స్తోత్రం, సత్యభామ ప్రవేశ దరువు, బోశంభో, తరంగం, తదితర అంశాలను కళాకారులు భవ్య, జేశిత, హంసిని, ప్రవళిక, చైత్ర, వైష్ణవి, కృతి, కీర్తన, లాస్య, ఐశ్వర్య, సహస్ర, ప్రశాంతి ప్రదర్శించి ఆకట్టుకున్నారు. జివిఆర్ ఆరాధన కల్చరల్ పౌండేషన్ వెంకట్‌రెడ్డి, డైరెక్టర్ విజయ్‌కుమార్ కళాకారులను అభినందించారు. శనివారం సెలవు దినం కావడంతో సందర్శకుల నుంచి మంచి స్పందన ఉందని నిర్వహకులు తెలిపారు.

## సత్యనారాయణస్వామి వ్రత పూజలో పాల్గొన్న బిఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్, డిసెంబరు 2 ప్రభాతవార్త :** ఉప్పల్‌లో మాజీ కార్పొరేటర్ పోగుల సుగుణ దయాకర్‌రెడ్డి నివాసంలో శనివారం సత్యనారాయణస్వామి వ్రతం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన పూజ కార్యక్రమానికి బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా ప్రతి ఇంటిలో సత్యనారాయణస్వామి పూజలు చేసుకోవడం అనవాయితీగా వస్తుందని, ఆనందోత్స వాలతో పూజలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పోగుల సుగుణ దయాకర్‌రెడ్డి దంపతులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మర్రి చెన్నారెడ్డి చేసిన సేవలు ఎనలేనివి



మర్రి చెన్నారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చౌకి రవికుమార్ తదితరులు

**మలక్‌పేట, డిసెంబర్ 2 ప్రభాతవార్త:** దివంగత మాజీ ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి చేసిన సేవలు ఎనలేనివని గ్రేటర్ కాంగ్రెస్ ఓబిసి సెల్ వైస్ చైర్మన్ చౌకి రవికుమార్ పేర్కొన్నారు. మర్రి చెన్నారెడ్డి వర్ధంతి సందర్భంగా రవి కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మర్రి చెన్నారెడ్డి పేద ప్రజల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేందర్‌యాదవ్, రామకృష్ణ, షేక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అభ్యర్థుల జాతకాల బట్టబయలు

### అభ్యర్థుల్లో టెన్షన్ - నాయకులు, కార్యకర్తల అటెన్షన్

**ఎల్‌బినగర్, డిసెంబర్ 2 ప్రభాతవార్త:** శాసనసభ ఎన్నికల లెక్కింపు కార్యక్రమం ఆదివారం ప్రారంభం కానుంది. గత రెండుమూడు నెలలుగా వివిధ పార్టీల నుంచి పోటీ చేసేందుకు టికెట్ కోసం ప్రయత్నాలు చేయడం, టికెట్ ఆశిస్తున్న సమయంలో ఎన్నో అడ్డంకులు అధిగమించి టికెట్ సాధించడం మొదలుకొని ఓటర్లు ఓటు వేసే వరకు ప్రతిక్షణం అభ్యర్థులు టెన్షన్ పడుతూనే ఉన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి బిఆర్‌ఎస్ పార్టీ నుంచి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్టార్ కంపెన్ మధుయాష్కిగౌడ్ కాంగ్రెస్ పార్టీ నుంచి, రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు సామా రంగారెడ్డి బిజెపి నుంచి అభ్యర్థులుగా బరిలో నిలిచారు. నియోజకవర్గంలో బిఆర్‌ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీల మధ్య ప్రధాన పోటీ కొనసాగింది. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయినప్పటి నుంచి క్షణం తీరిక లేకుండా పార్టీ నాయకులు, అనుచరులు, అభిమానులతో ఎన్నికలలో నెగ్గడం కోసం పోటీలో ఉన్న అభ్యర్థులు అనేక ప్రణాళికలు, పథకాలతో ముందుకు వెళ్లారు. ఎన్నికలలో చివరి ఓటు పడే వరకు అభ్యర్థుల టెన్షన్ కొనసాగింది. ఎన్నికల అనంతరం తమ పార్టీకి పడిన ఓట్లు ఎన్ని, ఏ ప్రాంతంలో ఎన్ని ఓట్లు తమకు అనుకూలంగా పడుంటాయి అనే విషయంపై అభ్యర్థులు తమ అనుచరులతో చర్చలు కొనసాగిస్తూనే ఉన్నారు. ఒక్కొక్క బూతులో పడిన ఓట్లను పరిగణంలోకి తీసుకొని ఆయాబూతులలో తమకు అనుకూలించే అంశాల గురించి అభ్యర్థులు చర్చ సాగిస్తూనే ఉన్నారు. తమ పార్టీకి అనుకూలంగా ఉందని తమ పార్టీ అభ్యర్థి గెలుస్తాడని ఆయా పార్టీల నాయకులు పెద్దఎత్తున చర్చ కొనసాగిస్తూనే ఉన్నారు. మరికొన్ని గంటల్లో అభ్యర్థుల భవితవ్యం తేల్లనుండడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు టెన్షన్లో ఉన్నారు. ఓటర్లు తమ పక్షాన నిలుస్తారని అభ్యర్థులు దేవుళ్లకు మొక్కుకుంటున్నారు. ఏది ఏమైనా ప్రజలు ఎవరి వైపు మొగ్గు చూపారో, అదృష్టం ఎవరిని వరుస్తుందో మరికొన్ని గంటలు వేచి చూడాల్సిందే.

## టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నేతలు



రేవంత్‌రెడ్డిని కలిసిన నర్సింహారెడ్డి, రాఘవేందర్‌రెడ్డి తదితరులు

**సరూర్‌నగర్, డిసెంబర్ 2 ప్రభాతవార్త:** టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని మహేశ్వరం నియోజకవర్గం నుండి పలువురు కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు శనివారం కలిసారు. బడంగ్‌పేట్ మునిసిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి తదితరులు రేవంత్‌రెడ్డి నివాసానికి తరలివచ్చి ఆయనకు పుష్పగుచ్ఛానిచ్చి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు

## గుర్రపు డెక్క తొలగింపుకు చర్యలు : శ్వేత



అధికారులకు సూచనలు చేస్తున్న కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి

**సైదాబాద్, డిసెంబరు 2 ప్రభాతవార్త:** సరూర్‌నగర్ చెరువులో గుర్రపు డెక్క విపరీతంగా పెరిగిపోవడంతో పరిసర కాలనీ వాసులు దోమల సమస్యతో బాధపడుతుండడంతో ఐఎస్‌సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి శనివారం ఎంటమాలజి డిపార్ట్‌మెంట్ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై సమస్య గురించి చర్చించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గు ర్రపు డెక్కను తొలగించడానికి వెంటనే చర్యలు చేపట్టాలని, దోమలు మరింత వ్యాప్తి చెందకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి శ్రీనివాస్, ఎఇ భారతి, మహేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని కలిసి రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. (ఎల్‌బినగర్, ప్రభాతవార్త)

## కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం : చెకొలెకార్

**మలక్‌పేట, డిసెంబర్ 2 ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని టిపిసిసి ప్రధాన కార్యదర్శి మలక్‌పేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెకొలెకార్ శ్రీనివాస్ పేర్కొన్నారు. మలక్‌పేట నుంచి నాయకులు, కార్యకర్తలతో కలిసి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛలను అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు బిఆర్‌ఎస్ ప్రభుత్వానికి చరమగీతం పడుతారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.



రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛాలను అందజేస్తున్న చెకొలెకార్ శ్రీనివాస్